# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 16 పేజీలు - 6 మంగళవారం 10 డిసెంబర్ 2024


## సీఎం ప్రసంగంలో తెలంగాణ వీరుల ప్రస్తావడం లేకపోవడం బాధాకరం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్9:** ప్రతిపక్షాలను బంధించి, వారి గొంతు నొక్కి అసెంబ్లీలో ఏకపక్షంగా చరిత్రలో డిసెంబర్ తొమ్మిదో తారీఖు నిలిచిపోతుందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంలో కేసీఆర్ వీరోచిత పోరాట ప్రస్తావనే లేకపోవడం, సంకుచిత మనస్తత్వానికి అద్దం పడుతున్నది. మీరు ఈరోజు ఆంధ్ర పాలకుల స్క్రిప్ట్‌ను తప్పుల్లేకుండా చదివిండని ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుంది అని ఆర్ఎస్ ప్రవీణ్ పేర్కొన్నారు.సూటిగా చెప్పండి.. నవంబర్ 29న కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధం కాకపోతే డిసెంబర్ 9న నాటి కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేస్తుండెనా? మీ ప్రసంగంలో ఈ రోజైనా చివర్లో 'జై తెలంగాణ' అనే ధైర్యం, దమ్ము లేని మీరు సోమవారం సాయంత్రం మళ్లీ అందరినీ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి అంటున్నరు! తెలంగాణ సంస్కృతి ముఖ్యం కాదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు.



- తల్లికి కిరీటం ఉంటుందని ఎక్కడా చూడలేదు
- సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మల స్ఫూర్తి
- అందరితో చర్చించి.. తల్లి విగ్రహానికి రూపకల్పన
- రాజకీయాలు మాని విగ్రహావిష్కరణలో పాల్గొనాలి
- ఇకనుంచి డిసెంబర్ 9ననే తెలంగాణ ఆవిర్భావం
- తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ 9న జరిగింది
- తెలంగాణ అంటే ఒక్క కుటుంబ వ్యవహారం కాదు
- తెలంగాణ కోసం ఎందరో పోరాటాలు..మరెందరో ఆత్మబలిదానాలు
- అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన సిఎం రేవంత్ రెడ్డి

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం, తెలంగాణ తల్లి

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్9:** డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2009లో అదే రోజు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభంలో ఆయన సభలో తెలంగాణ ఏర్పాటు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై మాట్లాడారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారన్నారు. సోనియా లేకుంటే తెలంగాణ ఏర్పాటు అయ్యేదా అని అన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని చెప్పారు. 'నా తెలంగాణ.. కోటి రతనాల వీణ' అన్న దాశరథి మాటలు నిత్యసత్యమని పేర్కొన్నారు అందుకే ఇకముందు డిసెంబర్ 9న తెలంగాణ ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఉదయం 10:30 గంటలకు శాసనసభ, శాసన మండలి ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. తెలంగాణ తల్లిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ తల్లి వేరు, దేవత వేరు. ఏ తల్లికి కిరీటం ఉండదు. దేవతలకు మాత్రమే కిరీటం ఉంటుంది..ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహాన్ని. తెలంగాణ గ్రామ దేవత పోచమ్మకు కిరీటం ఉంటుందా. ఈ విషయాన్ని జనాలకు వివరించాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో

## మళ్లీ రాజ్యసభకు

# ఆర్.కృష్ణయ్య


### - రాజ్యసభకు నామినేటెడ్ చేసిన బీజేపీ పార్టీ



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్9:** బీసీ ఉద్యమ నాయకుడు ఆర్ కృష్ణయ్యకు మళ్లీ రాజ్యసభ పదవి వరించింది. భారతీయ జనతా పార్టీ ఆర్ కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రాజ్యసభకు నామినేట్ చేసింది. ఈ క్రమంలో ఆర్ కృష్ణయ్య మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మళ్లీ రాజ్యసభ పదవి వరించడంతో ఆర్ కృష్ణయ్యకు బీసీ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. వైసీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన కృష్ణయ్య తన పదవీకాలం మరో నాలుగేండ్లపాటు ఉండగానే తన పదవికి ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఇక 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీ చేసి గెలుపొందారు. అనేక బీసీ ఉద్యమాలకు నాయకత్వం వహించారు. బీసీల రిజర్వేషన్లు, వారి అభివృద్ధి కోసం అనేక పోరాటాలు నిర్వహించారు.

# దొంగలతో రేవంత్ దోస్తీ

- అసెంబ్లీకి వెళ్తే అడుకోవల్సిన అవసరం ఏమిటి
- రాహుల్ గాంధీ అదానీని వ్యతిరేకిస్తే
- ప్రాణాలకు తెగించి రాష్ట్రం సాధించిన మహోన్నతుడు కేసీఆర్
- రేవంత్ సపోర్టు చేస్తాడా..?
- అసెంబ్లీలో రేవంత్ అక్రమాలను ఎండగడతాం : మాజీ మంత్రి కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్9:** దొంగలతో సీఎం రేవంత్‌రెడ్డి దోస్తీ చేస్తున్నాడని, అదానీ, రేవంత్ రెడ్డి ఒక్కటై తెలంగాణ ప్రజాలతో ఆడుతున్న నాటకాన్ని బయటపెడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అదానీ పట్ల కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నదని విమర్శించారు. అదానీ, రేవంత్ దోస్తానాను శాసనసభ వేదికగా ఎండగడతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేసిన దుర్మార్గపు ఆలోచనను ప్రజలకు వివరిస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులు అర్పించారు. అమరులకు జోహార్.. వీరులకు జోహార్ అంటూ పాటపాడారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. "రాష్ట్ర సాధనలో భాగంగా పదవీ త్యాగంతో బీఆర్ఎస్ పార్టీ ప్రారంభమైందన్నారు.

వివరాలు 2లో

## ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా

# సంజయ్ మల్హోత్రా

- నేటితో ముగియనున్న శక్తికాంత దాస్ పదవీకాలం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్9:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన శక్తికాంత దాస్ స్థానాన్ని సంజయ్ మల్హోత్రా భర్తీ చేయనున్నారు. శక్తికాంత దాస్ ఆర్బీఐ గవర్నర్‌గా 2018

వివరాలు 2లో




# రెండో జాబితాను విడుదల చేసిన ఆప్‌పార్టీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్9:** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే 11 మందితో తొలి జాబితాను రిలీజ్ చేసిన అధికార ఆప్.. తాజాగా 20 మంది అభ్యర్థులతో రెండో జాబితాను కూడా విడుదల చేసింది. ఇక ఈ లిస్ట్‌లో మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా పేరు ఉంది. ఆయన ఈసారి పట్పర్‌గంజ్ అసెంబ్లీ స్థానం నుంచి కాకుండా.. జంగ్‌పురా నుంచి బరిలోకి దిగనున్నారు. ఇక ఇటీవలే ఆప్‌లో చేరిన ఉపాధ్యాయుడు అవధ్ ఓజాకు పట్పర్‌గంజ్ స్థానాన్ని కేటాయించారు. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలు ఉన్నాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ 70 స్థానాల్లో 62 స్థానాలను గెలుచుకున్న విషయం తెలిసిందే.

## భారత అంతర్గత వ్యవహారాల్లో

# విదేశీ సంస్థల ప్రమేయం

- కశ్మీర్‌ను ప్రవ్యతిరేఖ ఫౌండేషన్‌తో కాంగ్రెస్‌కు సంబంధాలు
- జార్జ్ సోరోస్‌తో సోనియా గాంధీకి సంబంధాలు
- కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేసిన బీజేపీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్9:** సోనియా గాంధీలపై కేంద్రంలోని అధికార బీజేపీ సంచలన ఆరోప ణలు చేసింది. అమెరికాకు చెందిన జార్జ్ సోరోస్ ఫౌండేషన్ ఆర్థిక సాయం అందిస్తున్న గ్రూపుతో సంబంధాలు ఉన్నాయని ఆరోపణాస్త్రాలు సంధించింది. భారత్ నుంచి కశ్మీర్‌ను వేరు చేయాలనే ఆలోచనలకు ఆ సంస్థ మద్దతిస్తోందని, సోరోస్ ఫౌండేషన్‌తో కాంగ్రెస్ సంబంధాలు పెట్టుకోవడం భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రభావాన్ని చూపుతోందని బీజేపీ అభివర్ణించింది. దేశాన్ని అస్థిర పరచాలనుకునే సంస్థలకు కాంగ్రెస్ మద్దతిస్తోందని వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా బీజేపీ ఆదివారం వరుసగా పోస్టులు పెట్టింది.ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్‌కు (ఫోరమ్ ఆఫ్ డెమోక్రటిక్ లీడర్స్ ఇన్ ఆసియా పసిఫిక్) కో-ప్రెసిడెంట్‌గా ఉన్న సోనియా గాంధీ.. జార్జ్ సోరోస్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం పొందే సంస్థతో సంబంధాలు పెట్టుకున్నారని బీజేపీ ఆరోపించింది. కశ్మీర్‌ను ప్రత్యేకంగా



పరిగణిస్తున్నట్టు ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్ ఇదివరకే స్పష్టమైన అభిప్రాయాన్ని తెలిపిందని పేర్కొంది. రాజీవ్ గాంధీ ఫౌండేషన్‌కు సోనియా గాంధీ అధ్యక్షురాలిగా కొనసాగుతుండడంతో జార్జ్ సోరోస్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యానికి దారితీసిందని బీజేపీ పేర్కొంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకు దేశంలో విపక్ష పార్టీతో సోరోస్ ఫౌండేషన్, మీడియా పోర్టల్ ఓసీసీఆర్ఫ్ జతకట్టాయని ఎంపీ నిషికాంత్ దూబే అన్నారు.లోక్‌సభలో ప్రతిపక్ష నేత

వివరాలు 2లో

# సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోతుండే...

- తెలంగాణ తల్లి ఒక వ్యక్తికి.. ఒక కుటుంబానికి పరిమితం కాదు - మంత్రి పొన్నం ప్రభాకర్




# విగ్రహంపై కావాలనే కొందరు రాజకీయం

- పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్



## మూడ్రోజుల పాటు జైపూర్, ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్9:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు రోజుల పాటు జైపూర్, ఢిల్లీలో పర్యటించనున్నారు. 11 నుంచి 13 వరకు మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. మొదట వ్యక్తిగత పనుల నిమిత్తం రాజస్థాన్‌లోని జైపూర్ వెళ్ళనున్నారు. ఆ తర్వాత రెండు రోజులు ఢిల్లీలో పర్యటిస్తారు. ఢిల్లీలో తెలంగాణకు సంబంధించిన అంశాలపై వివిధ శాఖల మంత్రులు, అధికారులతో చర్చిస్తారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతోనూ ఆయన సమావేశమవుతారు. కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ తదితర అంశాలపై ఢిల్లీ పెద్దలతో చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16వ తేదీ వరకు వాయిదా పడ్డాయి. పీసీసీ అధ్యక్షుడు, ఇతర ముఖ్యనేతలు కూడా ముఖ్యమంత్రితో ఢిల్లీకి వెళ్లే అవకాశముంది.

## ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

(మొదటి పేజీ తరువాయి)

12న బాధ్యతలు చేపట్టారు. ఆయన మూడేళ్ల పదవీకాలం పూర్తయినప్పటికీ, మరికొన్నాళ్ల పాటు పదవీకాలం పొడిగించారు. పొడిగించిన పదవీకాలం రేపు డిసెంబరు 10తో ముగియనుంది. శక్తికాంత దాస్ స్థానంలో ఆర్బీఐ పగ్గాలు అందుకోబోతున్న సంజయ్ మల్హోత్రా పదవీకాలం బుధవారం ప్రారంభం కానుంది. ఆయన ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగుతారు. కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఈ మేరకు ఆమోద ముద్ర వేసింది. సంజయ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంకుకు 26వ గవర్నర్‌గా సేవలు అందించనున్నారు. సంజయ్ మల్హోత్రా ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా ఉన్నారు. ఆయన 1990 బ్యాచ్ రాజస్థాన్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. ఆయన ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్ లో ఇంజినీరింగ్ పట్టా పుచ్చుకున్నారు. అమెరికాలోని ప్రఖ్యాత ప్రిన్స్ టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీ సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు. సివిల్స్ రాసి ఐఏఎస్ అయిన సంజయ్ మల్హోత్రా... తన 33 ఏళ్ల కెరీర్ లో విద్యుత్, ఆర్థిక, పన్నులు, సమాచార సాంకేతికత, గనుల శాఖలో విధులు నిర్వరించారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16 వరకు వాయిదా

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్9:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16వ తేదీకి వాయిదా పడ్డాయి. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేశారు. ఈరోజు సాయంత్రం సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సభలో వెల్లడించారు. ఈ విగ్రహావిష్కరణకు అందరూ రావాలంటూ సభాముఖంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రులు, సభ్యులు తమ తమ అభిప్రాయాలను తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ ఎదుట నిరసనకు దిగారు. రంగంలోకి దిగిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాక సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం నమూనా అంశంపై వివరణ ఇచ్చారు. విగ్రహం నమూనా మార్పుపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాగ్వాదం జరిగింది. పలువురు సభ్యులు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆ తర్వాత ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారికంగా జరుపుకోవాలని సభలో నిర్ణయించారు. అనంతరం సభను 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

## భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రమేయం

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీని తాను 10 ప్రశ్నలు అడుగుతానని నిషికాంత్ దూబే చెప్పారు. జార్జ్ సోరోస్ తనకు పాత స్నేహితుడని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ బహిరంగంగా అంగీకరించారని, గమనించాల్సిన విషయమని వ్యాఖ్యానించారు.

## ఆశా కార్యకర్తల ఆందోళనలో పోలీసుల అత్యుత్సాహం

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్9:** కోఠి డీఎం ఈ కార్యాలయం వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లపై పోలీసులు చేయి చేసుకున్నారు. ఎగిరెగిరి ఓ ఆశా వర్కర్‌ను మహిళా పోలీసులు కొట్టారు. బాధిత ఆశా వర్కర్ ఆ దెబ్బలకు తాళలేక తల్లడిల్లిపోయింది. ఆమెను పోలీసులు అసభ్యకర పదజాలంతో దూషించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18000 ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోఠి డీఎంఈ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అరెస్టు చేసేందుకు యత్నించారు. దీంతో ఆశా వర్కర్లకు పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసు జులుం నశించాలంటూ పెద్ద ఎత్తున ఆశావర్కర్లు నినాదాలు చేశారు. ఇక ఆశావర్కర్లకు మద్దతు నిలిచిన బీఆర్ఎస్ కార్యకర్తలను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం, తెలంగాణ తల్లి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు.అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీ వేదికగా సీఎం ప్రకటన చేశారు.'సంస్కృతికి ప్రతిరూపమే తెలంగాణ తల్లి. 4కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయి. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించాం. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించాం. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.భూ ప్రపంచంలో ఏ జాతికైనా గుర్తింపు.. ఆ జాతి అస్తిత్వమే అని చెప్పారు. అస్తిత్వానికి మూలం సంస్కృతి.. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అని వివరించారు. 'స్వరాష్ట్ర పోరాట ప్రస్థానంలో సకల జనులను ఐక్యం చేసింది తెలంగాణ తల్లి అని,. తెలంగాణ జాతి భావనకు జీవం పోసింది. నిరంతరం చైతన్యపరిచి లక్ష్యసాధన వైపు నడిపిందని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి స్వరూపానికి అధికారిక గుర్తింపు లేదు. ప్రజాపోరాటాలకు ఊపిరి పోసుకున్న మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయించాం.సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ తల్లి అంటే భావన మాత్రమే కాదు.. 4 కోట్ల బిడ్డల భావోద్వేగం. ప్రజల మనోఫలకాల్లో నిలిచిన రూపాన్ని సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరించుకుంటున్నాం. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని విగ్రహానికి రూపకల్పన చేశాం అని తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై ప్రకటన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో సంప్రదాయం, సంస్కృతు లను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో తీర్చిదిద్దాం. గుండుపూస లు, హారం, ముక్కుపుడకను పొందుపర్చాం. ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి రూపకల్పన చేశాం. సంప్రదాయ పంటలైన వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు ఆ తల్లి చేతిలో కనిపించేలా ఏర్పాటు చేశాం. చరిత్రకు దర్పణంగా నిలుచున్న విగ్రహాన్ని రూపొందించాం. ఉద్యమాలు, ఆత్మ బలిదానాలకు సంకేతంగా పీఠంలో పిడికళ్లను పొందుపరిచాం' అని రేవంత్‌రెడ్డి వివరించారు. 'తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాలు పోరాటం చేసింది. ఓయూ, కేయూ కీలక భూమిక పోషించాయి. సామాజిక బాధ్యతతో విద్యార్థులు ఉద్యమ బాట పట్టారు. శ్రీకాంతాచారి వంటి చాలా మంది విద్యార్థులు అమరులయ్యారు. ఉద్యమాన్ని గౌరవించి డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసింది. అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రతిరూపమే అధికారికంగా లేదు. అందరితో చర్చించి తెలంగాణ తల్లి రూపంపై నిర్ణయం తీసుకున్నాం. దేవతలా ఉండాలా లేక మన ఇంట్లో తల్లిలా ఉండాలా అనే చర్చ జరిగింది. తల్లి ప్రతిరూపమే పెట్టుకోవాలనే అభిప్రాయం వచ్చింది. అందుకే ఈ రోజు బహుజన తల్లిని ఆవిష్కరిస్తున్నాం. కొందరికి ఇది నచ్చలేదు. ఒక కుటుంబం, ఒక వ్యక్తి తెలంగాణ అనే భావన మంచిది కాదు. ఈ ఒక్కరోజు రాజకీయాలు పక్కన పెడదాం. రేపటి నుంచి రాజకీయ అంశాలు ప్రస్తావిద్దాం. సాయంత్రం 6గంటల ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు బీఆర్ఎస్ అధినేత,. మాజీ సీఎం కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కమ్యూనిస్టు నేతలను ఆహ్వానిస్తున్నాం. అందరూ విగ్రహావిష్కరణకు హాజరు కావాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

## దొంగలతో రేవంత్ దోస్తీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రాణ త్యాగానికి కూడా సిద్ధపడిన తెలంగాణ మహానాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ దీక్షకు దిగి దేశ రాజకీయ వ్యవస్థను మెడలు వంచిన రోజు, తెలంగాణ ప్రజా కదలికలతో ఢిల్లీ పాలకుల గుండెల్లో గుబులు పుట్టినరోజు డిసెంబర్ 9. దీక్ష ఫలవంతమైన డిసెంబర్ 9న దీక్షా విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరులకు ఘనంగా నివాళులు అర్పించామని, కాంగ్రెస్ పార్టీ చేసిన దుర్మార్గపు ఆలోచనను ప్రజలకు వివరిస్తామన తెలిపారు. దేశ వ్యాప్తంగా అదానీ మంచివాడు కాదని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తున్నదని, కానీ రాష్ట్రంలో మాత్రం అదానీతో రేవంత్ రెడ్డి అలయ్ బలయ్ తీసుకుంటున్నాడని ఆరోపించారు. రాహుల్ గాంధీ అదానీపై ఇతర రాష్ట్రాల్లో దుర్మార్గపు ప్రచారం చేస్తుంటే ఇక్కడమాత్రం మంచివాడని అన్నట్లుగా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. అదానీ, రేవంత్ ఒక్కటై తెలంగాణ ప్రజానికంతో ఆడుతున్న నాటకాన్ని బయటపెడతామనన్నారు. గురుకుల, లగచర్లలో గిరిజనుల నుంచి బలవంతంగా భూములు లాక్కొంటున్న విధానాన్ని, రైతన్నల సమస్యలు, నెరవేరని గ్యారంటీలు, 420 హామీలను తుంగలో తొక్కిన విధానాన్ని, రాష్ట్రంలో నెలకొన్న ప్రతి సమస్యను అసెంబ్లీలో చర్చకు పట్టుబడతామని తెలిపారు. తెలంగాణ అస్తిత్వంపై జరుగుతున్న దాడిని, ముఖ్యంగా తెలంగాణ తల్లిని మారుస్తానంటున్న రేవంత్ రెడ్డి దుర్మార్గపు ఆలోచనను నిరసిస్తూ తెలంగాణ ప్రజల ఆర్తిని రెండు సభల్లో వినిపిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

## సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోతుండే...

- **తెలంగాణ తల్లి ఒక వ్యక్తికి.. ఒక కుటుంబానికి పరిమితం కాదు: మంత్రి పొన్నం ప్రభాకర్**



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్9:** సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోతుండేనని.. మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. డిసెంబర్ 9న తెలంగాణా ఏర్పాటు ప్రకటించిన సందర్భంగా సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణ చిహ్నం చర్చ జరుగుతుందని.. తెలంగాణకు అధికారిక గేయం లేదు.. తెలంగాణ సెంటిమెంట్‌కి అనుగుణంగా తమ ప్రభుత్వం రాగానే రాష్ట్ర గీతాన్ని అధికారికంగా ఏర్పాటు చేశామని పొన్నం ప్రభాకర్ వివరించారు. 'తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ అధికారికంగా లేదు. అది ఒక పార్టీకి సంబంధించిన అప్లికెటెడ్ తప్ప.. రాష్ట్ర అధికారిక విగ్రహం కాదు. ఈరోజు అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఆవిష్కరించుకుంటున్నం. తెలంగాణకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసుకుంటున్నాం. ఒక వ్యక్తికి, ఒక కుటుంబానికి పరిమితం కాదు తెలంగాణ తల్లి' అని పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. '10 సంవత్సరాల్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ఎందుకు ఏర్పాటు చేయలేదు. ప్రతి జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్లలో, పోలీస్ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు చేయాలి. ప్రతి సంవత్సరం డిసెంబర్ 9 తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం జరుపుకుందాం. తెలంగాణ ఏర్పడడానికి సోనియా గాంధీ కారణం. రాజకీయాలకు అతీతంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు' అని మంత్రి వివరించారు. 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన వారికి ఈ సభ నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నం. రాజకీయంగా తెలంగాణ అంశాన్ని 10 సంవత్సరాలు చూశాం. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయలేదు. గత 10 సంవత్సరాలుగా ఉద్యోగులను ఇబ్బందులు పడ్డారు. ఉద్యోగ నాయకులు పదవి విరమణ కాగానే వారికి పదవులు ఇస్తే.. వారు అనుకూలంగా ఉంటారేమో.. కానీ ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయడానికి ఒక కమిటీ వేశారు. అందులో ఒక నిర్ణయం తీసుకున్నాం' అని పొన్నం వ్యాఖ్యానించారు. 'లోకాలిటీ సమస్య ఉంది. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారం చేస్తం. ఖమ్మం జిల్లాలో వరదలతో చాలా ప్రాంతాలు మునిగి రూ.10 వేల కోట్ల నష్టం జరిగితే.. ముష్టి రూ.400 కోట్లు ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా నిధులు తెచ్చుకునేలా ఉండాలి. ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ తల్లి సేవ చేసుకోవాలి. తెలంగాణ తల్లి రూపంలో రాచరికపు పాలన లేకుండా చూశాం. ఒకవైపు అభయ హస్తం.. మరోవైపు పచ్చని పాడి పంటల పచ్చదనం.. ఇది అభివృద్ధికి నిదర్శనం. కిరీటాలు లేకుండా..గ్రామాల్లో కనిపించే గ్రామ వనితలాగా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది' అని పొన్నం వివరించారు.'తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉండేలా విగ్రహ ఏర్పాటు ఉంటుంది. అందరి ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎన్నో హామీలు అమలు చేశాం. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేశాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్.. ఇలా ఎన్నో పథకాలు అమలు చేశాం. ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయి' అని మంత్రి వెల్లడించారు.

## స్వలాభం కోసం తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చడం బాధాకరం

- **రేవంత్ దుశ్చర్యకు తెలంగాణ కన్నీళ్లు**
- **ఉద్యమతల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారు : ఎమ్మెల్సీ కవిత**

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్9:** తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం దురదృష్టకరమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతుందని తెలిపారు. ఉద్యమ తల్లిని నేడు కాంగ్రెస్ తల్లిగా మార్చారని విమర్శించారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని రహదారిలో ఏర్పాటు చేసి.. తెలంగాణ తల్లి అని చెబుతున్న విగ్రహాన్ని చెరసాలలో ఏర్పాటు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని వెల్లడించారు. కోట్లాది మంది తెలంగాణ బిడ్డల్లో స్ఫూర్తి నింపిన తెలంగాణ తల్లి రూపురేఖలను మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బతుకమ్మతో పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదని తెలిపారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారని మండిపడ్డారు. బతుకమ్మను మాయం చేయడం దురదృష్టకరమని చెప్పారు. బతుకును ఆగం చేశారని, బతుకమ్మను మాయం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లికి నివాళులు అర్పించాలి అనుకుంటే గన్ పార్క్ దగ్గర ముక్కు నెలకు రాయాలన్నారు. ఉద్యమకారులపై తుపాకీ ఎక్కు పెట్టినందుకు తెలంగాణ తల్లికి నివాళులర్పించే హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదని చెప్పారు.

## విగ్రహంపై కావాలనే కొందరు రాజకీయం


- **పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్**



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్9:** తెలంగాణ తల్లి విగ్రహాన్ని కావాలనే కొందరు రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్. తెలంగాణ తల్లి విగ్రహం.. అచ్చం తెలంగాణ ఆడపడుచు, తల్లి మాదిరిగా ఉందన్నారు. నిజమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఉందన్నారు. దయచేసి దీన్ని రాజకీయం చేయవద్దని సూచన చేశారు. రూపుదిద్దుకున్న తెలంగాణ విగ్రహం శాశ్వతంగా ఉండేలా అవసరమైతే చట్టం తేవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు తెలంగాణకు సోమవారం (డిసెంబర్ 9) ప్రత్యేకమైన రోజుగా వర్ణించారు టీపీసీసీ చీఫ్. ఒకటి పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం రోజు, 2009 డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభించిన రోజుగా ఇదేనని గుర్తు చేశారు. తెలంగాణలో ఇవాళ చరిత్రాత్మకమైన రోజుగా వర్ణించారు. రాష్ట్ర ప్రజల తరపున సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాసనమండలి ఆవరణంలో మీడియాతో మాట్లాడారాయన. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహానికి మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. వాస్తవాలు ప్రతిబింబించే విధంగా విగ్రహాలు రూపకల్పన చేయడం బాగుందన్నారు. తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబించే విధంగా విగ్రహం ఉంది. ముమ్మాటికీ తెలంగాణ సంస్కృతికి దర్పణం పడుతుందన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి శిల్పి, తెలంగాణ ప్రకృతి, సంప్రదాయాలను ప్రతిబింబించారన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఈ రూపం మార్చకూడదు, అలా చేస్తే ప్రాముఖ్యత కోల్పోతుందన్నారు. టీఎస్ కంటే%ౌ% టీజీ బాగుందని వెల్లడించారు.మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహంలో హస్తం ఆశీర్వదిస్తుందనే భావించాలన్నారు. సోనియాగాంధీ బర్త్ డే నాడు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించాలని అప్పట్లో పార్లమెంట్‌లో కోరామని గుర్తు చేశారు.

## తెలంగాణ గ్రూప్-2 హాల్ టికెట్ల విడుదల

- **15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు**




**తొలి అక్షరం//హైదరాబాద్, డిసెంబర్9:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2024 గ్రూప్-2 హాల్ టిక్కెట్లు విడుదల అయ్యాయి. డిసెంబర్ 9 నుంచి కమిషన్ వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. గ్రూప్ -2 పరీక్షకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తెలంగాన పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ ద్వారా అడ్మిట్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవచ్చు. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో గుర్తించిన 1368 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష జరగనుంది. గ్రూప్-2 సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరీక్ష ఉదయం సెషన్లో ఉదయం సెషన్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, పేపర్-3, సాయంత్రం సెషన్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, పేపర్-4 నిర్వహిస్తారు.గ్రూప్ 2 పరీక్షల ఉదయం సెషన్‌లో పరీక్షలు ఉదయం 08:30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్ కోసం మధ్యాహ్నం 1:30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్ కు ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లను మూసివేస్తారు మరియు గేట్లు మూసివేసిన తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థిని అనుమతించరు. మొదటి సెషన్ పరీక్షకు ఉపయోగించిన డౌన్ లోడ్ చేసిన హాల్ టికెట్ కాపీని మిగిలిన సెషన్లకు ఉపయోగించేలా అభ్యర్థులు చూసుకోవాలి. తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు హాల్ టికెట్ భద్రపరుచుకోవాలి. అవసరమైనప్పుడు వాటిని ఉత్పత్తి చేయాలి. తరువాత డూప్లికేట్ హాల్ టికెట్ జారీ చేయరని కమిషన్ స్పష్టం చేసింది.

# తొలి అక్షరముకు స్పందన

**• స్పందించిన అధికారులు • పైపులైన్లు రిపేరు చేపించిన ఎంపీఓ కిన్నెర యాకయ్య**







**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 9:** మండలంలోని కౌసల్యదేపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జాడ ఎక్కడ మా ఊరు సమస్యలు పట్టించుకునే నాధుడు ఎవరు అనే వార్త తొలి అక్షరములో పత్రికలో రాయడంతో ఆదివారం వార్త రావడంతో పంచాయతీ అధికారులు స్పందించి ఆదివారం ఉదయం 10 గంటలకు కౌసల్యదేపల్లిగ్రామంలో పంచాయతీ కార్యదర్శి సిబ్బందితో కలిసి పైపులైన్లు రిపేరు చేపించి గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు అందించడం జరిగిందని స్థానిక ఎంపీ ఓ కిన్నెర యాకయ్య తొలిఅక్షరం.దినపత్రిక తో తెలిపారు ఆ గ్రామ ప్రజలు అధికారులకుఅభినందనలు తెలిపారు.

# హైదరాబాద్ పోటీలో మూడో బహుమతి పొందిన సమ్మయ్య



**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 9:** 6వ జాతీయ సీనియర్ సిటిజన్స్ ఓపెన్ ఛాంపియన్ షిప్ 65 సంవత్సరాల పురుషుల మరియు మహిళల విభాగంలో హైదరాబాదులో జరిగిన పోటీలలో మూడవ బహుమతి పొందిన మండల కేంద్రానికి చెందిన సమ్మెట సమ్మయ్య గౌడ్ కు పాల్గొన్న మహమ్మద్ ఖాజామియాకు మండల ప్రజలు పలు సంఘాల నాయకులు వ్యాపారస్తులు అభినందనలు.. తెలిపారు.


# కాయిత వెంకటయ్య పార్ధివాదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాలమహానాడు నాయకులు



**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 09:** మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లిలోని దాట్ల గ్రామానికి చెందిన కాయిత వెంకటయ్య అనారోగ్య కారణంగా అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబంను పరామర్శించి ఆయన పార్థివాదేహానికి నివాళులు అర్పించిన మాలమహానాడు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుర్రాల లింగయ్య, మహబూబాబాద్ జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనపర్తి వీరన్న, రాష్ట్ర నాయకులు గోడిశాల సంజీవ, దార్ల శివరాజ్, ఓస యాకన్న, తదితరులు ఉన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 9:** చెన్నారావుపేట మండల కేంద్రం కాంగ్రెస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియ గాంధీ జన్మదిన వేడుకలు ను ఘనంగ నిర్వహించారు కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మజ్జిగ రాంబాబు బండి హరీష్ తదితరులు కేక్ కట్ చేసారు.




# సోనియా గాంధీ త్యాగం వెలకట్టలేనిది

**• కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 09:** రాజకీయాల్లో సోనియా గాంధీ అంకితభావం గల నాయకురాలని, ప్రధాని పదవిని సైతం త్యాగం చేసిన చరిత్ర ఆమీదేనని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు కొనియాడారు.ఏఐసీసీ అగ్రనేత,సోనియా గాంధీ జన్మదిన వేడుకలు తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయం తోపాటు గాంధీ సెంటర్ లో సోమవారం మండల అధ్యక్షుడు సంతోష్ కుమార్తె అమూల్య పుట్టినరోజు కావడంతో ఆ చిన్నారి చేతుల మీదుగా భారీ కేక్ కట్ చేసి టపాకాలు కాల్చి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా నిర్వహించారు.అనంతరం వారు.. మాట్లాడుతూ. తెలంగాణ కల సాకారం కావడానికి సోనియా గాంధీ కారణమని తెలిపారు.ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీల బాటలోనే దేశంలో కాంగ్రెస్ పార్టీని ప్రభల శక్తిగా మార్చడంలో సోనియా గాంధీ పాత్ర కీలకమన్నారు.ఆమె నాయకత్వంలో కుమారుడు రాహుల్ గాంధీ దేశ భవిష్యత్తు నాయకుడిగా ఎదిగాడన్నారు. సోనియా గాంధీ



ఆదేశాల్లో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లు సమర్ధవంతంగా అమలు చేస్తుందన్నారు.గాంధీభవన్ సాక్షిగా హస్తం సిద్దాంతాలు,ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం తూచ తప్పకుండా అమలు చేస్తుందని పునరుద్ఘాటించారు. ప్రభుత్వంలోని ప్రతి వ్యవస్థ ప్రజల కోసమే పనిచేస్తుందని స్పష్టం చేశారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,పెదగాని సోమయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగ సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు తూనం రోజా ప్రభుదాస్, నర్కూటి గజానంద్, దొంగరి



రేవతి శంకర్,ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, వెంకటాచారి,సంధ్య రాణి భాస్కర్ రెడ్డి,మహిళ బ్లాక్ అధ్యక్షరాలు పింగిలి ఉష,నాయకులు చిత్తలూరి శ్రీనివాస్,నరేందర్ రెడ్డి, గుండాల నర్సయ్య, టి.బిక్షం గౌడ్, రవీంద్ర చారి,చెవిటి సధాకర్, కొమరయ్య, వరప్రసాద్,వెంకన్న,తండా రవి, వెన్నెం సోమిరెడ్డి, వెంకట్ రెడ్డి,అలువాల సోమయ్య,ప్రవీణ్ యాదవ్,వెలుగు మహేశ్వరి,దేవేందర్ రాజు,మల్లారెడ్డి,వల్లపు యాకయ్య, పుష్ప నాదం,హేమంత్, అనిత,చిదిరాల రవి,మనోహర్, కిషన్ రెడ్డి,తోట అశోక్,నడిగడ్డ మధు,రమేష్ నాయక్,అమల,రాణి,గిరిధర్, ప్రవీణ్ రెడ్డి,యశోద తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో బెల్ట్ షాపు దందా..!

**• ప్రజల వద్దకే మద్యం.!**


**• బ్రాండ్ షాప్ యాజమాన్లు బెల్ట్ షాపులకు సీసాలు స్టిక్కర్లు వేసిమాదే బాధ్యత?**

**• అధికారులు మాకు అండదండలు**

**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 9:** డోర్నకల్ నియోజకవర్గంలోని డోర్నకల్.నర్సింహులపేట. మరిపెడ. దంతాలపల్లి. కొరివి. చిన్నగూడూరు. ఈ మండలాలలో ప్రతి వైన్స్ నుండి ఉదయాన్నే పాల వ్యాను బయలుదేరినట్టు లిక్కర్ వేసుకుని ఒక ఆటో ఇద్దరు ముగ్గురు మనుషులతో బయలుదేరుతుంది. ఎక్కడ కిరాణా షాపు కనిపించిన అక్కడ ఆగి ఆ కిరాణా షాపులో మద్యం వేస్తూ ఉంటారు. డోర్నకల్ నియోజకవర్గంలో అన్ని మండలాలు ప్రతి గ్రామంలో నిత్యం జరుగుతున్న ఈ తంతు చూపరులను ఆశ్చర్యపరుస్తుంది.బ్రాండ్ షాపులో లభించాల్సిన కే.ఎఫ్ బీర్లు ఆ షాపులో లభించవు కానీ బెల్ట్ షాపులో లభించడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ బెల్ట్ షాపులకు ఒక కోటర్కు 20 రూపాయలు బీరుకు 20 రూపాయలు ఫుల్ బాటిల్ కు వంద రూపాయలు బెల్ట్ షాపు నిర్వహకులు



ఎంఆర్పి కంటే అదనంగా ఒక కోటకు 40 ఒక బీరు కు 40 రూపాయలు రేట్లతో విక్రయించడం జరుగుతుందని మద్యం ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం తెలిసి కూడా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం లేదని డోర్నకల్ అన్ని మండలాల ప్రజలు విమర్శిస్తున్నారు.బ్రాండ్ షాప్ యాజమానులు మాకు అధికారులు ఉన్నన్ని రోజులు మాకు ఎదురు లేదు ఎవరైనా అధికారులుచెకింగ్ వస్తే మా పేర్లు చెప్పండి వాళ్ళు వదిలేసి వెళ్తారు మీఅండగా మేము బెల్ట్ షాపులకు అండగా ఉంటాము అంతా మీ ఇష్టం...మేము అధికారంలోకి వస్తే బెల్ట్ షాపులు బంద్ చేస్తాం అన్న ప్రభుత్వం మాట ఏది?చెవిటి



వాని ముందు శంఖం ఊదినట్టు నోరు ఉంది కదా అని వాగ్దానాలు చేసి ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారం చేజిక్కించుకునే కోసం బుర్రకథలు హరికథలు చెప్పి ప్రజలను గొర్రెలను చూసినట్టు చూసి అధికారం కోసం చేతికి రాగానే ప్రజలకు ఇచ్చిన మాటలను తుంగలో తొక్కి అధికార పీఠం ప్రజలిస్తే మీరు చెలాయిస్తూ ప్రజల్ని ఇంకా మోసం చేస్తూనే ఉన్నారు అనడానికి ఎన్నో నిదర్శనాలు ఉన్నాయి. మేము అధికారంలోకి వస్తే గ్రామాల్లో బెల్ట్ షాపులు బంద్ చేస్తాం అని ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షులుగా ఉన్న ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట సీఎం అయిన తర్వాత ఆ మాటను మరిచిపోయాడని గ్రామాల్లోని ప్రజలు గుర్తు చేస్తున్నారు. గ్రామాల్లో మద్యం ఏరులై పారుతూ ఉండడంతో యువత మద్యానికి బానిసై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. డోర్నకల్లోని అన్ని మండలాలువ్యాప్తంగా జరుగుతున్న ఈ బెల్ట్ షాపుల దందాను సంబంధిత అధికారులు పట్టించుకోని అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు

**• సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల నాయకులు**

**• కాంగ్రెస్.జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో సోనియా గాంధీకి పాలాభిషేకం**






**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 9:** నరసింహుల పేటమండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం చౌరస్తాలో సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను సోనియా గాంధీ వి చిత్రపటానికి పాలాభిషేకం. కట్ చేసి నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి. మరి పేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాస రోజు రాజశేఖర్ డోర్నకల్ ప్రధాన యూత్ కార్యదర్శి రేఖ అనిల్ గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి సోమవారం ఉదయం ,11గంటలకు మండల కేంద్రంలోని మెయిన్ చౌరస్తాలో ఇందిరా గాంధీ చిత్రపటానికి శ్రీమతి సోనియా గాంధీ 78వ జన్మదినం శుభ సందర్భంగా జన్మదిన కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దసురునాయక్. కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్.మాజీ మండల యూత్ అధ్యక్షులు చిర్ర సతీష్ గౌడ్. గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి మహబూబ్ ఖాన్. కాసా యాకయ్య. మండలప్రధాన రమేష్.కార్యదర్శి అల్వాల శ్రీనివాస్. నిమ్మల శ్రీను. వీరన్న. మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బయోలాజికల్ సైన్స్ ప్రతిభ పోటీలు




**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 09:** మండల స్థాయి బయోలాజికల్ సైన్స్ ప్రతిభ పోటీలు జడ్.పి.హెచ్.ఎస్ దంతాలపల్లి లో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో దంతాలపల్లి మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి బి . జ్యోత్స్న(జెడ్పిఎచ్ ఎస్ దంతాలపల్లి )ప్రథమ బహుమతి సి ఎచ్ . రాము ధ్వితీయ బహుమతి గెలుపొందడం జరిగింది అని మండల బయోలాజికల్ సైన్స్ ఫోరం కన్వీనర్ ఆర్ .వేణుగోపాల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, బయో సైన్స్ ఉపాధ్యాయులు రమేష్, కవిత, మంజుల,అంతిరెడ్డి, రమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలు మంత్రులను విమర్శించే స్థాయి నీకు లేదు: మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

**- నోరు అదుపులో పెట్టుకో..: మరిపెడ బ్లాక్ కాంగ్రెస్. అధ్యక్షులురాజశేఖర్**

**తొలి అక్షరం/నర్సింహులపేట డిసెంబర్ 9:** మండల కేంద్రంలోని చౌరస్తాలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ మరిపెడ అధ్యక్షులు దాస రోజు రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ దేవతని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గ ఎంతో అభివృద్ధి చెందిందని వారు తెలిపారు. మంత్రిగా ఉన్న సత్యవతి రాథోడ్ ఏనాడు తట్టెడు మట్టి పూసిన పాపాన పోలేదని డోర్నకల్ నియోజకవర్గం లో 200 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతుంటే చూసి ఓర్వలేని బారాస నాయకులు మాజీ ఎమ్మెల్యేలు మంత్రులు ఇష్టానుతిగా విమర్శలు చేస్తున్నారని వారు తెలిపారు. మరిపెడ మండల కేంద్రంలోని బస్టాండ్ చూస్తే కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి డాక్టర్ రామచంద్రనాయక్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఏమి చేశాడో తెలుస్తుందని స్థానికంగా ఉండి ఎమ్మెల్యే రెడ్యా మంత్రి సత్యవతి ఏమి చేయలేదని వారు విమర్శించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సతీష్ గౌడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు ధస్రు నాయక్ సీనియర్ నాయకుడు ఆలవల శ్రీనివాస్ డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్ ముఖేష్ శ్రీను అనిల్



# మోడల్ స్కూల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ముద్ద ముద్ద

- ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోఇంత నిర్లక్ష్యమా...?
- అధికారులు పట్టించుకోని వారిపై చర్యలు తీసుకోవాలి
- బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండి రమేష్




**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 9:** నరసింహుల పేట మండలం కేంద్రంలో మోడల్ స్కూల్లో సోమవారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోహాస్టళ్లు, పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఒక వైపు అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా కొందరి నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులకు నాణ్యతలేని భోజనమే అందుతోంది. మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ యూత్ అధ్యక్షులు బండి రమేష్. గ్రామ పార్టీ అధ్యక్షులు కే జగదీశ్వర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం ముద్దముద్దదతినలేక పడేసిన విద్యార్థులుబియ్యంలోనే లోపం ఉందన్న ఇన్చార్జి హెచ్ఎం తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి మోడల్ స్కూల్ తో పాటు అన్ని పాఠశాలలు హాస్టల్లో నాణ్యమైన సన్న బియ్యం అందించి విద్యార్థులకు భోజనం మెనూ ప్రకారం అందించాలని ఉన్నారు విద్యార్థులకు నాణ్యతలేని భోజనమే అందుతోంది. మోడల్ స్కూల్లో పాఠశాలలోని 300 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండారు. భోజనంలో ముద్దలు, ముద్దలుగా ఉన్న అన్నం వడ్డించడంతో తినడానికి వీలుకాక విద్యార్థులు పడేశారు. డబ్బులు ఉన్న కొందరు పిల్లలు ఆకలికి తట్టుకోలేక హెూటల్కు వెళ్లి టిఫిన్ చేయగా, మిగతా విద్యార్థులు కడుపు మాడ్చుకున్నారు బియ్యంతో వంట చేస్తే ముద్దలు, ముద్దలు అయిందని ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ మోడల్ స్కూల్లో విద్యార్థులు మాట్లాడుతూ మాకు అన్నం ముద్ద ముద్ద అవు తున్న ఉపాధ్యాయులకు తెలిపిన కూడా పట్టించుకోకపోవడం వలన మాకు తినడం వలన ఇబ్బంది కలుగుతుంది కూరలు గుడ్లు చాలా రుచికరంగా ఉన్నాయి కానీ అన్నం తినాలంటే ముద్దముద్దగా ఉంది బిఆర్ఎస్ నాయకులకు విద్యార్థులు తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి నాణ్యమైన సన్న బియ్యం అన్ని స్కూలులకు హాస్టళ్లకు సరఫరా చేయాలని పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న. నాయకులు లింగా నాయక్. తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 21నా జరగబోయే మాదిగల సభను విజయవంతం చేయండి

- ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాంపొంగు యశ్వంత్



**తొలి అక్షరం/మరిపెడ నవంబర్ 9:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి రాంపొంగు యశ్వంత్ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు ప్రకారం రాష్ట్రం లోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండ అసెంబ్లీలో Sc వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి అన్నారు Sc వర్గీకరణ చేసిన తరవాతే ఉద్యోగాలను భర్తీ చెయ్యాలి అని డిమాండ్ చేశారు ఉమ్మడి Sc రిజర్వేషన్ లో మాదిగలకు, మాదిగ ఉపకులాలకు అన్యాయం జరుగుతుంది, కావున సీఎం రేవంత్ రెడ్డి త్వరగా అసెంబ్లీ లో Sc వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు వడ్లకొండ బాబు మరియు వడ్లకొండ అంత్తయ్య, రాంపొంగు ఈశ్వర్, వడ్లకొండ వెంకన్న, వడ్లకొండ వీరన్న, వడ్లకొండ రవీందర్, మీడతపెల్లి బిక్షమ్, జినక దుర్గయ్య, వడ్లకొండ గౌతమ్, వడ్లకొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చాకచక్యంగా గంజాయి ముఠాను పట్టుకున్న మరిపెడ సీరోల్ పోలీసులు

- అభినందించిన డి.ఎస్.పి కృష్ణ కిషోర్
- శభాష్ ఫ్రెండ్లీ పోలీస్ అంటున్న నేటిజన్లు
- నేటి సమాజంలో అతిపెద్ద సమస్యగా మారిన గంజాయి




**తొలి అక్షరం/మరిపెడ నవంబర్ 9:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా పాత్ర కేయుల సమక్షంలో డి.ఎస్.పి కృష్ణ కిషోర్ మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా ఎస్పి రామ్ నాథ్ కేకన్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క పోలీస్ అధికారులు గంజాయి డ్రగ్స్ మీద డేగ కన్ను పెడుతూ ఉక్కు పాదం మోపుతున్నారు అన్నారు పురుషోత్తమాయా గూడెం శివారులో నిషేధిత 80 కేజీల గంజాయిని ఎంతో కష్టపడి చాకచక్యంగా మరిపెడ మరియు సీరియల్ పోలీసులు సిఐ రాజకుమార్ ఎస్సై సతీష్ ఎస్సై సంతోష్ సీరోల్ ఎస్సై మరియు కానిస్టేబుల్ డ్రైవర్ ల బృందం ఎంతో కష్టపడి చకచక్యంగా పట్టుకున్నారు అన్నారు గంజాయి విలువ సుమారు 20 లక్షలు ఉంటుందని అన్నారు వారు ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెంకి చెందిన కోర్ర నర్సింగ్ వంతల మోహన్ బాబు వంతల సాధు అనే అ ముగ్గురు వ్యక్తులని అదుపులోకి తీసుకొని వారి టాటా మ్యాజిక్ ని సీజ్ చేసాం అన్నారు ఇలానే సమాజంలో గంజాయికి బానిసవుతున్న యువతను మత్తు పానీయాలకు దూరంగా ఉంచే విధంగా ఇటువంటి చర్యలు చేపట్టాలి అన్నారు మరెక్కడ అయినా సరే గంజాయి మత్తు పానీయములు ఉన్నాయని తెలిస్తే ఉపేక్షించేది లేదు అన్నారు తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది అన్నారు అనంతరం వారిని పట్టుకున్న మరిపెడ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి వారికి గిఫ్ట్ కవర్ కూడా ఇచ్చారు ఈ కార్యక్రమంలో డిఎస్పీ కృష్ణ కిషోర్ సిఐ రాజకుమార్ మరిపెడ ఎస్సై సతీష్ ఎస్ఐ సంతోష్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంజీఎం హైస్కూల్ ఎగ్జిబిట్ ఎంపిక



**తొలి అక్షరం/గణపురం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాంతి నికేతన్ హై స్కూల్ నందు డిసెంబర్ 7, 8 వ తేదీలలో జిల్లా స్థాయి విద్యా ,వైజ్ఞానిక ప్రదర్శన 2024 ను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రధాన అంశం సుస్థిర అభివృద్ధిలో శాస్త్ర సాంకేతిక పాత్ర ,ఉప అంశం వ్యవసాయం సేంద్రీయ పద్ధతులు జూనియర్ విభాగంలో ఎంజీఎం హైస్కూల్ ఆరో తరగతి విద్యార్థులు పి. రుత్విక్ మరియు జి.రిత్విక్ వివిధ రకాల వ్యవసాయ పద్ధతుల వల్ల ఆహార ఉత్పత్తులు పెంచి సుస్థిర అభివృద్ధికి సహకరించే అద్భుతమైన ప్రాజెక్టు ప్రదర్శన చేసినందుకు గాను మొదటి బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ భావాలు, వైఖరి పెంపొందించడం వల్ల దేశానికి ఉపయోగపడే శాస్త్రవేత్తలు గా ఎదుగుతారని తెలియజేస్తూ ఇందుకు తోడ్పాటునిచ్చి సహకరించిన సీనియర్ సైన్స్ ఉపాధ్యాయులు చిర్ర యాకేష్ గౌడ్, శిరీష ,కావ్య గార్లను అభినందించారు. డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ మరియు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సోనియమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

- మరిపెడ టౌన్ అధ్యక్షుడు తాజ్ ఉద్దీన్ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ గారి 79 జన్మదిన వేడుకలు
- మరిపెడ పట్టణ కేంద్రం ఆర్ అండ్ బి కార్యాలయం నందు



**తొలి అక్షరం/మరిపెడ, డిసెంబర్ 9:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనాయకులు శ్రీమతి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది మరిపెడ పట్టణ అధ్యక్షులు మరియు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మరిపెడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ 60 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర కళను సహకారం చేసి తెలంగాణ ఇచ్చిన తల్లి గా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన శ్రీమతి సోనియా గాంధీ పుట్టినరోజు జరుపుకోవడ ఈరోజు ఎంతో సంతోషం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక బిజెపి టీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారు ఒకసారి వారు ఆత్మ విమర్శన చేసుకోవాలి తెలంగాణ ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకుని రెండో సంవత్సరం అడుగుపెడుతూ గత పాలకులు ఈ రాష్ట్రాన్ని విస్మరిస్తే సంవత్సరం కాలంలోనే అనేకమైన సంక్షేమ పథకాలు అనేకమైన ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి ఎంతోమంది నిరుద్యోగుల నుంచి మేధావుల నుంచి ఉద్యమకారుల నుంచి మన్న నలు పొందుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో మలదశ ఉద్యమంలో మానుకోట ఉద్యమ నాయకులు క్రియాశీలక పాత్ర పోషించారు వారందరు కూడా రాబోయే రోజుల్లో ఇక్కడున్నటువంటి ప్రజాప్రతినిధులతోని చర్చించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వారందరికీ సముచిత స్థానం కల్పించే విధంగా చేస్తామని మాట్లాడడం జరిగింది.మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒంటికొమ్ము యోగేందర్ రెడ్డి, ఏ సముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు, మరిపెడ మండలం టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్, జిల్లా మైనారిటీ సెక్రటరీ ఎండి అఫ్సర్, మహబూబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జరుపుల విజయ్ నాయక్, మరిపెడ మండల యువజన కాంగ్రెస్ నాయకులు బనోత్ నరేష్, పట్టణ సెల్ అధ్యక్షులు బసిపంగు రవికాంత్, యూత్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ నాయక్, గుండ గాని వెంకన్న,గంగయ్య, బయ్య లింగయ్య, దోనెపెల్లి వెంకన్న గుగులోత్ రవి నాయక్, షేక్ హబిబోద్దీన్, షేక్ అష్ఫల్, శేక్ అక్బర్,బంక ప్రమోద్, బుక్య మెగనాథ్, అఖిల్, బల్లెం రవి,బోడ రవి, అంతగిరి రవి, బాణోతు చిన్న , అమృ నాయక్, బోడ రమేష్, బాణోతు నరేష్, కస్న నాయక్, షేక్ పాషా, షేక్ రహీమ్,జగదీశ్ కార్యకర్తలు సీనియర్ నాయకులు,యువ నాయకులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిని సన్మానించిన సొంటి రెడ్డి

**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నేషనల్ యూత్ కాంగ్రెస్ నిర్వహించిన యూత్ కాంగ్రెస్ సంస్థగత ఎన్నికల్లో భాగంగా నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సింగం ప్రశాంత్ నీ స్థానిక గెస్ట్ హౌస్ లో శాలువాతో సత్కరించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,ఈ కార్యక్రమంలో సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఏ జి పి అడ్వకేట్ బండి శివకుమార్, మండల పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కొల్లి వెంకట సుబ్బారెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి, సంగని వెంకట్, వడ్డే సంతోష్,రామరపు రాము,కొత్తకొండ గణేష్,ఈదునూరి ప్రభాకర్, గుంటుపల్లి ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన తోటి మిత్రులు..

- ఆర్థిక సహాయంగా రూ. 20 వేలు..



**తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 9:** స్నేహితుని కుటుంబానికి పదవ తరగతి బ్యాచ్ మిత్రులు అండగా నిలిచారు. చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామానికి చెందిన పులిశేరు రాజేందర్ కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. విషయాన్ని తెలుసుకున్న తోటి స్నేహితులు కలిసి దహన సంస్కారాలకు హాజరై డిజె ఫ్లెక్సీ లు సమకూర్చి దహన సంస్కారాల నిర్వహణలో పాల్గొన్నారు. ఈ రోజు స్నేహితులు అందరు కలిసి తమ వంతు సహాయంగా రూ.20 వేల రూపాయలను నిరుపేద కుటుంబానికి అందజేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా మేము రాజేందర్ కుటుంబానికి అండగా ఉంటామని వారి కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది. పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును సందర్శించిన సిపిఐయు, ఏఐసిటియు



**తొలి అక్షరం/కేసముద్రం డిసెంబర్ 9:** ఎం సిపిఐ యు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో కోపరేటివ్ బ్యాంకు వారు ధాన్యం కొనుగోలు చేస్తున్న సెంటర్‌ను ఎంసిపిఐ యు,ఏఐసీటియు ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది.ఎం సిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ రైతుల వద్దనుండి కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు రూపాయలు 2320 మాత్రమే ఎకౌంట్లో పడుతున్నాయనిబోనస్ డబ్బులు 2,3రోజుల తరువాత ఎకౌంట్లో పడుతున్నాయని అక్కడి రైతులు మా దృష్టికి తీసుకువచ్చినారని కావున రాష్ట్ర ప్రభుత్వము ఇప్పటికైనా కొనుగోలు చేసిన డబ్బులతో పాటు బోనస్ డబ్బులను కూడా కలిపి వేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాం అని ఆయన అన్నారు.ఈనాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎం సిపిఐయు నాయకులు దారావత్ రమేష్ ఏఐసీటియు నాయకులు కే శ్రీనివాస్, ఎన్ యాకయ్య ,జి వీరయ్య పాల్గొన్నారు.

# బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బాల,బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ కోరారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట జెడ్పి హైస్కూల్ లో సోమవారం సమగ్ర శిక్ష పథకంలో భాగంగా రాణి లక్ష్మీ బాయి, ఆత్మ రక్ష ప్రశిక్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మూడు నెలలపాటు బాలికలకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. సమాజంలో ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, బాలికలకు పాఠశాల స్థాయి నుంచి స్వీయ రక్షణలో శిక్షణను ఇచ్చేందుకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. మార్షల్ ఆర్ట్స్ ట్రైనర్ గడ్డం రాజు విద్యార్థులకి శిక్షణనిచ్చారు.సీనియర్ ఉపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, రవీంద్రనాథ్, యాకయ్య, భూలక్ష్మి, వెంకట్రాజం, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రం సోనియమ్మతోనే సార్ధకం..!!

- బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎడళ్ల యాదవరెడ్డి..
- బాణాసంచా కాల్చి ఘనంగా సోనియా పుట్టిన రోజు వేడుకలు






**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 9:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీతోనే సార్ధకంమైందని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడళ్ల యాదవరెడ్డి కొనియాడారు.మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం అండ్ బి గెస్ట్ హౌస్ నందు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఏఐసీసీ అగ్రనాయకులు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ నేతృత్వంలో మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి లు కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు,యాదవ రెడ్డి,మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 60 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర కళను సహకారం చేసి తెలంగాణ ఇచ్చిన తల్లి గా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన సోనియా గాంధీ పుట్టినరోజు జరుపుకోవడ ఈరోజు ఎంతో సంతోషంగా ఉన్నదని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక బిజెపి టీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని,ఒకసారి వారు ఆత్మ విమర్శన చేసుకోవాలి తెలంగాణ ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ నేడుఅధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకుని రెండో సంవత్సరం అడుగుపెడుతూ గత పాలకులు ఈ రాష్ట్రాన్ని విస్మరిస్తే సంవత్సరం కాలంలోనే అనేకమైన సంక్షేమ పథకాలు అనేకమైన ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి ఎంతోమంది నిరుద్యోగుల నుంచి మేధావుల నుంచి ఉద్యమకారుల నుంచి మన్ననలు పొందు తుందన్నారు.దేశంలో జరుగనటువంటి రుణమాఫీ 26 లక్ష మంది రైతులకు చేసిన ఘనత దేశంలో రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వంనకు దక్కిందన్నారు. మాజీ ఎంపిపి గోగుల మల్లయ్య యాదవ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రత్నపురపు యాకయ్య ,బీసీ రాజ్యాధికార సమితి మండల అధ్యక్షులు వరిపెల్లి ఉప్పలయ్య,మాజీ ఎంపీటీసీ గూగ్లోతూ నరేష్,నాయకులు తూళ్ళ ప్రణయ్,ఆకుల కొమురెల్లి, నర్సయ్య,మట్ట వెంకట్ రెడ్డి,బండపెల్లి కృష్ణ,మంచాలవెంకన్న, తదితరులు పాల్గొన్నారు.**డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,ఆద్వర్యంలో ...** తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టిన రోజు ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగ్లోత్ బాలాజీ నాయక్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేశ్, ఎఎంసి డైరెక్టర్ భాస్కర్ నాయక్,మండల వర్కింగ్ ప్రసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనేందర్,నాయకులు జిలకర యాలద్రి,మల్లేశం,గంకిడి ఏళ్ల రెడ్డి, గొట్టిముక్కుల నరేందర్ ,రాజునాయక్,గుండ్ల పల్లి యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం మండల పంచాయతీ కార్యదర్శులు సంఘం అధ్యక్షుడిగా ధారావత్ రాజ్ కుమార్

- ప్రజల సమస్యను పరిష్కార దిశగా కృషి చేస్తాం

**తొలి అక్షరం/బయ్యారం,డిసెంబర్9:** బయ్యారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయలక్ష్మి అధ్యక్షతన ఎంపీఓ చంద్రమోహన్ ఆధ్వర్యంలో బయ్యారం మండల పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.అందులో భాగంగా అధ్యక్షులుగా దారావత్ రాజ్ కుమార్,గౌరవ అధ్యక్షులుగా బానోత్ శ్రీధర్ జనరల్ సెక్రటరీగా బానోత్ నరేష్ కోశాధికారిగా వట్టం సురేందర్ ఉపాధ్యక్షురాలుగా లావుడ్య పావని సర్పపాక వేణు గౌరవ సలహాదారుగా మాలోత్ మోతిలాల్ జనగాం రామస్వామి,నౌరాక్ అలీ, డోలి రమేష్,రఫీ మరియు ఈసీ మెంబెర్స్ ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ..ఈ ఎన్నిక ద్వారా మాపై మరింత బాధ్యత పెరిగిందని ఆ బాధ్యతను సక్రమంగా నిర్వహించి అధికారుల మండల ప్రజల మండల పొందాలని ఆకాంక్షిస్తున్నామని వారన్నారు. అలాగే విధి నిర్వహణలో ఉద్యోగులకు ఎదురయ్యే సమస్యలపై సంగటితంగా పోరాటం చేసి ఆ సమస్యలను పరిష్కార దశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని ప్రజానీకానికి మరియు అభివృద్ధికి ఎలాంటి ఆటంకం లేకుండా విధులు నిర్వహిస్తామని అదేవిధంగా మండల ప్రజానీకానికి ఏ సమస్య ఎదురైనా వాటిని సత్వరమే పరిష్కరించి వారికి తగిన న్యాయం చేయడానికి పంచాయతీ కార్యదర్శులు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.



# ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

- పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోలేనిది అన్నారు.తెలంగాణ సమాజం సోనియాగాంధీ కి రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఏజిపి బండి శివకుమార్, నెక్కొండ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఆంజనేయస్వామి గుడి చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, కొల్లి వెంకట సుబ్బారెడ్డి, చల్లా పాపిరెడ్డి, ముువ్వ వెంకటేశ్వర రెడ్డి, మహమ్మద్ అన్వర్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి,కొత్తపల్లి రత్నం,బొమ్మరే బోయిన రమేష్,మహమ్మద్ ఖలీల్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా తిరుమల్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు మాదటి శ్రీనివాస్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి, ఎన్ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్, భాను, శ్రీకాంత్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల శ్రీనివాస్, వేణుగోపాల్, మాజీ ఎంపిటిసి రవి, రావుల రాజు, దూదిమెట్ల రాజ్ కుమార్,వీరభద్రయ్య, సంఘని వెంకన్న,అఫ్జల్, రామారావు ముద్రబోయిన శ్రీకాంత్,ఈదునూరి ప్రభాకర్, కొత్త కొండ గణేష్, గడ్డం ఆనందం, మోటం కిట్టు, వినయ్, వడ్డే సంతోష్, రమేష్ నాయక్, కుల్ల సుధాకర్, వేణు,బోల్ల శివకుమార్,కనపర్తి రమేష్,హమీద్,గుండం రాజు,వర్రె సూరయ్య,భీమన్న,వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ చూసినా స్థానిక ప్రజా సమస్యలే ,సమస్యలు.!!.

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజన్న..
- స్థానిక ప్రజా సమస్యలపై సిపిఎం సర్వే ...





**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్9:** మండల కేంద్రం తోపాటు.వివిధ గ్రామాలలో సమస్యలు కండ్లకు కట్టినట్లు కనిపిస్తున్నవని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజన్న ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల స్థానిక సమస్యలను ప్రభుత్వం గుర్తించి వెంటనే పరిష్కరించాలనిసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజన్న డిమాండ్ చేశారు.సోమ వారం నెల్లికుదురు మండల కేంద్రంలో స్థానిక సమస్యలపై రామన్న గూడెం,స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ బ్యాంక్ సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునగంటి రాజన్న సర్వేలో పాల్గొని మాట్లాడుతూ, ప్రజలు చాలామంది ఇండ్లు పెన్షన్స్ సాగు చేసుకునే భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు లేకుండా అనేకమంది ఇబ్బందులు పడుతున్నారని, రెండు లక్షల రుణమాఫీ రాకపోవడం బ్యాంకు అధికారులు రైతుల నుండి కొంత రుణాన్ని కట్టించుకుని తిరిగి చెల్లించకపోవడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని, మంచి నీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రభుత్వం ఆర్భాటంగా అన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నాయని చెప్పడం తప్ప ఆచరణలో అమలు చేయడం లేదని విమర్శించారు. తక్షణమే స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ లేని యెడల ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ హాస్పిటల్ లో మౌలిక వసతులు కల్పించాలని,స్టాఫ్ నర్స్ నలుగురికి ఇద్దరే పనిచేస్తున్నారని, షిఫ్ట్ సిస్టంలో ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ను ఇతర హాస్పిటల్ లో ఇన్చార్జిగా నియమించ కూడదఅని పర్మనెంట్ ఎమ్మెస్ ఎండి సర్జన్ గల డాక్టర్ల ను నియమించి 30 పడకల ఆసుపత్రి మార్చాలని డిమాండ్ చేశారు. రాత్రి వేళలో డాక్టర్లు అందుబాటులో ఉండి 24 గంటల వైద్య సేవలు అందించాలని కోరారు.ఒకవైపు కార్పొరేట్ వైద్యాన్నికి దీటుగా ప్రభుత్వ హాస్పిటల్లో ఉన్నాయని చెప్పుతూనే ప్రత్యక్షంగా పరిశీలిస్తే అనేక రకాల లోపాలు ఉన్నాయన్నారు.ఈ సర్వే కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు మండల నాయకులు పెరుమాండ్ల బాబు గౌడ్, అశోక్, సోమయ్య, సత్తయ్య,సుజాత సత్తయ్య,సుజాత,తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గం వైద్యానికి మహర్దశ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),డిసెంబర్9:** ఏండ్లుగా ఎదురుచూస్తూన్న ప్రజల మౌలిక సదుపాయాల ముఖ్యమైన వైద్యానికి నోచుకోక సరైన ఆసుపత్రులు లేకపోవడం, వున్న బెడ్ లు సరిపోక రోగులు పడుతూన్న యాతనా ను చూసి రోగులు బెడ్లు దొరకక మహబూబాబాద్, వరంగల్ వైద్యానికి పోతున్న గత పాలకులు తమకు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తూ ఎన్నికల హడావుడి హామీ లు ఇచ్చి ఆచరణ లో శూన్యం చూపించిన, గత బి అర్ ఎస్ నేతలు అదిగో తొర్రూరు కి 100పడకలు వచ్చింది అనేశారు కానీ నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వున్న చందాగా వుంటే చూసి చలించి పోయినా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి వెంటనే ఆసుపత్రికి కావాల్సిన సదుపాయాలు అప్గ్రేడ్ కోసం సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహ ని కలిసి నియోజకవర్గంలో పెండింగ్లో వున్న సమస్యలని వివరించారు.తమకు వెంటనే తొర్రూరు 100పడకలు పాలకుర్తి 50పడకలు ఏర్పాటు చేయాలని గతంలో (హామీకే పరిమితమైన) తొర్రూర్ 100 పడకల ఆసుపత్రిని పాలకుర్తి 50 పడకల ఆసుపత్రి కావాలని విజ్ఞప్తి చేయగా మంత్రి వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ వెంటనే పాలకుర్తి కి 50 పడకలు తొర్రూరు కి 100 పడకలు మంజూరు చేశారు ఆచరణలోకి తెచ్చిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి నియోజకవర్గ కేంద్రంలో 50 పడకాల ఆసుపత్రి అనుమతులు మంజూరు చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్‌ని పరామర్శించిన సొంటి రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్ స్వల్ప అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి ఇంటికి వెళ్లి పరామర్శించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లవుడియా తిరుమల్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రావుల తిరుపతి రెడ్డి,బొద్దుపల్లి యాదగిరి, గ్రామ పార్టీ అధ్యక్షుడు భీమన్న, కోరే యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా సమస్యలపై కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు బిఆర్ఎస్ ఎంపీల వినతి



**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 9:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు స్టేషన్లలో నెలకొన్న రైల్వే సంబంధిత సమస్యలపై ఢిల్లీలో సోమవారం బిఆర్ఎస్ ఎంపీలు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వినతి పత్రం అందజేశారు. పార్లమెంటరీ పార్టీ నాయకుడు కేఆర్ సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ దామోదర్ రావులు రైల్వే మంత్రిని కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భద్రాచలం రోడ్ స్టేషన్ (కొత్తగూడెం) నుంచి హైదరాబాద్ కు కోవిడ్ సమయంలో రద్దు చేసిన రైళ్లతో పాటు, అదనంగా మరికొన్ని రైళ్లు నడపాలని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతికి ప్రత్యేక రైలు నడపాలని కోరారు. గాంధీపురం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం ఎత్తు పెంచి, ఆధునీకరణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కారేపల్లి స్టేషన్ ను అభివృద్ధి చేయడం తో పాటు గతంలో ఉన్న రిజర్వేషన్ కౌంటర్ ను పునరుద్ధరించాలని కోరారు. ఖమ్మం స్టేషన్లో బీహార్, జైపూర్ వెళ్లే రైళ్లను ఆపాలని వినతిపత్రం అందజేశారు. బిఆర్ఎస్ ఎంపీల విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి ఆయా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# పేకాట స్థావరంపై మెరుపు దాడి

**- 5870వేల రూపాయల నగదు, 03 ద్విచక్ర వాహనాలు: ఎస్సై సురేష్**

**తొలి అక్షరం/నరసింహులపేట డిసెంబర్ 9:** పేకాట స్థావరం పై పోలీసుల దాడి విశ్వసనీయ సమాచారం మేరకు మండల కేంద్రం శివారులో పేకాట నిర్వహించిన పోలీసులు అదుపులో నలుగురు వ్యక్తులు మరో ఐదుగురు పరారీ ఉన్నారని స్థానిక ఎస్సై సురేష్ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ మరో ఐదుగురు పరారీలో ఉన్నారని ఆయన అన్నారు వారిని కూడా త్వరలో పట్టుకొని కేసు నమోదు చేస్తానని ఆయన అన్నారు పేకాట స్థావరాలలో డబ్బులు విలువ 5870, రూపాయలు. మూడు బైకులు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు మండల కేంద్రంలో తో పాటు వివిధ గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడిన వారి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు ఎస్ఐ అన్నారు ఆయన వెంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# వికాస తరంగిని సభ్యత్వ నమోదు కార్యక్రమం

## • హైందవ భక్తి కళా సమారోహం బచ్చు రాధాకృష్ణ పిలుపు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్9:** శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళా శాసనాలతో స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం,ఆధాలత్ హనంకొండ, నందు ఏర్పాటు చేసిన వికాస తరంగిణి 2025 ఒక సంవత్సరానికి సభ్యత్వ నమోదు రిజిస్ట్రేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది.అధ్యక్షులు బాధ్యులు బచ్చు రాధాకృష్ణ వారి కార్యవర్గము ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి పూర్వ కార్యకర్తలు,నూతన సభ్యులు వివిధ శాఖల సమన్వయ కర్తలు పాల్గొని సభ్యత్వ నమోదు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ రాధాకృష్ణ మాట్లాడుతూ...గతం లో సమతామూర్తి జీయర్ ఆశ్రమము హైదరాబాద్ వారి ఆదేశాను సారము ఆధ్యాత్మిక సమావేశాలు పెంచుతు హైందవ భక్తి కళ సమారోహం ఒకటి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సంగీత భక్తి పాటలు,భజన బృంధాలు, కోలాటాలలో ప్రతిభ ఉన్న వారిని వెలికి



తీసుకురావాలని సంకీర్తన మండలి అనే టైటిల్ పేరు తొ ముందుకు వెళ్లాలని,కళాకారులతో శోభయాత్ర చేయడం వల్ల స్వీయ ఆరాధన సర్వధారణ అనే సంకల్పం తొ ఆర్తి తో అందరం కలిసి కట్టుగా ఉండి సమాజ ఉద్ధారణకు జరిగే కార్యక్రమాలు కంకనబద్దులై దిగ్విజయం చెయ్యాలని అన్నారు.సుమారు 600 సభ్యత్వ రిజిస్ట్రేషన్ జరిగిందని చెప్పారు.వరంగల్ జిల్లా వికాస తరంగిని పై శ్రీ చిన జీయర్ స్వామి వారు ఉత్తర భారత యాత్ర లో ఉండి విటి వరంగల్ వారి వీడియోలు దృష్య మాలికలు చూసి



తనమ్ తన్మయించి సేవా కార్యక్రమ రంగాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా వికాస తరంగిని భేష్ అని మంగళశశానాలు తెలిపారు.కార్యక్రమంలో నర్సంపేట శాఖ రంగనాధ స్వామి మాట్లాడుతూ....హరికధ యక్ష గానం, భక్తి ఉద్యమాన్ని ముందుకు తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి సెక్రటరీ,చాడ సుభాష్ రెడ్డి ఉపాధ్యక్షులు,తనూజ ప్రజ్ఞ వాలంటీర్,వసంత, వివిధ శాఖల వారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

# దేశ ప్రజల అభ్యున్నతి కోసం ప్రాణలు వదిలిన ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీలు

• నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు • ప్రధానమంత్రి పదవిని వదులుకున్న గొప్ప మహిళా మణి • సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి



**తొలి అక్షరం/బయ్యారం,డిసెంబర్9:** బయ్యారం మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల యువజన సంఘ అధ్యక్షులు మంద నాగరాజు ఆధ్వర్యంలో మాజీ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య మాట్లాడుతూ...భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగింది అంటే అది కేవలం గాంధీ కుటుంబం చేసిన ఎనలేని కృషి వల్లే నేడు అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని వారన్నారు. ఈ దేశం కోసం, దేశ ప్రజల అభ్యున్నతి కోసం ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీ, ప్రాణ త్యాగాలు చేశారు వారు అందించిన స్ఫూర్తితో సోనియాగాంధీ మొక్కవోని దీక్షతో పార్టీని ప్రజల్లో మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తూ ప్రధానమంత్రి అయ్యే అవకాశాన్ని వదులుకొని దేశ భవిష్యత్తు కోసం పాటుపడ్డ గొప్ప మహిళా మణి అని వారు కొనియాడారు.భవిష్యత్తులో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి యువత నడుం బిగించి ముందుకు సాగాలని దేశంలోని బీద బిక్కి ప్రజలకు సేవ చేసి దేశాన్ని ప్రగతి పదములు ముందుకు నడిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగ్రాతి సత్యనారాయణ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి,వేల్పుల శ్రీనివాస్, జూలకంటి సీతారామరెడ్డి,చెరుకుపల్లి నాగమణినర్సయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి,ముల్కూరు వీరారెడ్డి, నాయిని శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల రాకేష్,తగిరె సత్తిరెడ్డి, సంకు సత్తిరెడ్డి, వీరబోయిన సంపత్, బరిగల ఉపేందర్, పగడాల శీను, సూరం సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,నాగరాజు,ప్రదీప్, మధుకర్ రాజ్, బయ్యారం మహిళ జిల్లా నాయకురాలు కొత్తపల్లి లక్ష్మి, తగిర నిర్మల రెడ్డి, బోడ రమేష్, అఖిల్, ప్రశాంత్, సురేష్, యువజన సంఘ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ,మాజీ సర్పంచులు,ఉపసర్పంచులు వార్డ్ మెంబెర్లు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్‌ను దుర్వినియోగం చేశారనే ఆరోపణలు

## • భూపరిపాలన వ్యవస్థ - పారదర్శకత,జవాబుదారీతనంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్9:** హనుమకొండలోని ధరణి పోర్టల్‌ను దుర్వినియోగం చేశారనే ఆరోపణలతో తెలంగాణలో భూపరిపాలన వ్యవస్థ పారదర్శకత, జవాబుదారీతనంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.భూలావాదేవీలను క్రమబద్ధీకరించడానికి అక్రమాలను నిరోధించడానికి ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్,పార్టీలు మారిన రాజకీయ నాయకులతో సహా ప్రభావవంతమైన వ్యక్తుల అవకతవకల కారణంగా సవాళ్లను ఎదుర్కొన్నట్లు నివేదించబడింది. **కింది సమస్యలు నివేదించబడ్డాయి: చట్టవిరుద్ధమైన భూలావాదేవీలు:** భూమి రికార్డుల్లో అనధికారిక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, దీని ఫలితంగా నిజమైన యజమానులకు తెలియకుండా లేదా సమ్మతి లేకుండా ఆస్తులను తప్పుడు బదిలీలు,విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. **భూసేకరణ:** శక్తివంతమైన వ్యక్తులు భూములను లాక్కోవడానికి వ్యవస్థను ఉపయోగించుకున్నారని,భూ యజమానులు శక్తిహీనులుగా వారి ఆస్తులను తిరిగి పొందలేక పోతున్నారని నివేదికలు సూచిస్తున్నాయి. **రికార్డుల మానిప్యులేషన్:** సిస్టమ్ డిజిటల్ స్వభావం,సామర్థ్యాన్ని పెంపొందిం చడానికి ఉద్దేశించినప్పటికీ, ప్రభావవంతమైన సంస్థలకు అనుకూలంగా యాజమాన్య వివరాలను మార్చడానికి ఉపయోగించబడుతుందని నివేదించబడింది. **పౌరులపై ప్రభావం:** ఈ చర్యలు అనేక మంది వ్యక్తులు కుటుంబాలను బాధలో పడవేసాయి, వారి హక్కు భూములను పొందలేకపోయాయి లేదా న్యాయపరమైన ఆశ్రయాన్ని సమర్థవంతంగా కొనసాగించలేకపోయాయి. **రాజకీయ ప్రమేయం:** రాజకీయ నాయకుల ప్రమేయం ఆరోపణలు, ముఖ్యంగా పార్టీలు మారిన వారు, వ్యవస్థను తారుమారు చేయడానికి అధికారాన్ని మరియు ప్రభావాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని సూచిస్తున్నారు. **ప్రజా ఆందోళనలు డిమాండ్లు: పారదర్శకత:** భూమి రికార్డులు, లావాదేవీల స్వతంత్ర ఆడిట్‌లతో సహా ధరణి పోర్టల్ పనితీరులో మరింత పారదర్శకత కోసం పౌరులు పిలుపునిచ్చారు. **జవాబుదారీతనం:** రాజకీయాలకు అతీతంగా రికార్డులను తారుమారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది. **హక్కుల పునరుద్ధరణ:** తమ భూమిపై హక్కులను పునరుద్ధరించాలని, పోర్టల్ దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని బాధిత వ్యక్తులు అధికారులను కోరుతున్నారు. **వ్యవస్థాగత సంస్కరణలు:** ధరణి పోర్టల్‌లో మెరుగైన భద్రతా చర్యలు, క్రమమైన పర్యవేక్షణ ఫిర్యాదుల పరిష్కార విధానాల వంటి లొసుగులను పూడ్చేందుకు సంస్కరణల కోసం వాటాదారులు వాదిస్తున్నారు.ఈ సమస్యలను పరిష్కరించడానికి, ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణలు నిర్వహించడం, దోషులను బాధ్యులను చేయడం బాధిత పౌరులకు న్యాయం జరిగేలా చేయడం ద్వారా నిర్ణయాత్మకంగా వ్యవహరించాలి. ధరణి పోర్టల్‌పై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించడం అనేది న్యాయమైన సమర్థవంతమైన భూ నిర్వహణకు సాధనంగా దాని విశ్వసనీయతకు చాలా అవసరం.

ధరణి | دھرنی | Dharani
Integrated Land Records Management System
Government of Telangana


# కాకతీయుల కాలం నాటి శివాలయం
# కోరిన కోరికలెల్ల తీర్చెటి రామలింగ క్షేత్రం..

• హర హర కాశీ రామలింగేశ్వరా..
• ముజ్జగములేలు జంగరా మాకై కదలిరా..
• ముత్యమంత ఉదకమైన మురిసేటి మూడు కన్నులవాడా..
• కోరిన కోరికలెల్ల నిష్కపటముగా రుణం లేకుండా తీర్చేటి భోళా శంకరా..
• పత్రమైన,పుష్పమైన ప్రియముగా స్వీకరించే లయకారుడా..
• భస్మమైనా,భక్తి అయిన కాయముపై ధరించే భయహరుడా..
• భక్తి తోడ పిల్వ రామలింగ.
• శక్తి తోడ పల్కు శివగంగ..

**తొలి అక్షరం/దంతాలపల్లి,డిసెంబర్ 09:** ఒకప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లా నేటి మానుకోట జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామంలో కాకతీయులు తవ్వించిన తటాకం కి దగ్గరలో లింగ రూపంలో నెలవైన పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని అదే కాకతీయ రాజులే ప్రతిష్టించారు.ఒకప్పటి ముప్పారం కలాన్ (పూర్వ పేరు) నుండి నేటి పెద్దముప్పారం వరకు కోరిన కోరికలను తీర్చే దైవంగా పూజలందుకుంటున్న రామలింగేశ్వరుడు.దేవాలయ కట్టడం కూడా నేటికీ చెక్కు చెదరకుండా పటిష్టంగా వుండడం విశేషం.గర్భ గుడి,ఆలయ గోపురం పై శిల్ప కళ, కళ్యాణ మండపం నాటి వాస్తు సూత్రాలతో కట్టిన కోవెల..ప్రశాంత వాతావరణం లో కాకతీయుల కాలం నుండి నేటికీ నిత్య అభిషేకాలు పూజా క్రతువులు నిర్వహిస్తూ నేటికీ అత్యంత వైభవంగా వెలుగొందుతున్న దేవస్థానం..పారుపల్లి రామన్న,భీమన్న, విద్యాసాగర్, వెంకన్న, సత్యనారాయణ,ఉపేందర్,రాజమౌళి వీళ్ళ కుటుంబీకుల ఆధ్వర్యంలో నిత్యం పూజలతో వెలుగొందింది నేడు అదే గుడిని వైదిక గ్రామ పురోహితులు కీ.శే. పోలంపల్లి నరసింహమూర్తి కుమారులైన రమణ శర్మ,పవన్ శర్మ రూపంలో దేవాలయానికి పెద్ద పీఠ వేస్తూ రామలింగేశ్వర స్వామికి అత్యంత వైభవంగా



అభిషేకార్చన,హెూమ, నిత్య పూజా కార్యక్రమాలతో భక్తుల సహకారంతో గ్రామ సుభిక్షానికి కృషి చేస్తూ పారుపల్లి కుటుంబీకులకు కొనసాగింపుగా అన్ని తామై దేవాలయాన్ని పర్యవేక్షిస్తున్నారు.దేవాలయం గుడి గర్భాలయంలో వున్నటువంటి శ్రీ చక్రం ఇక్కడి ప్రత్యేకత.దీనిని లింగ రూప రామలింగేశ్వర స్వామి ప్రతిష్ఠ సమయంలో కాకతీయులు ఏర్పాటు చేశారు.ప్రస్తుత గ్రామ పురోహితుల ఆధ్వర్యంలో 2012 నుండి గత 12 ఏళ్లుగా ప్రతి కార్తీకమాసం పలు రకాలైన ప్రత్యేక పూజా కార్యక్రమాలతో,వేద మంత్రోచ్చారణల మధ్య పార్వతీ రామలింగేశ్వర స్వామికి వివిధ రకాల కైంకర్య సేవలు చేస్తూ వున్నారు.ఆలయంలో రోజువారీ జరిగే పూజలు ఒక ఎత్తు అయితే శివుడికి ప్రీతికరమైన కార్తీక మాసంలో నిర్వహించే కార్యక్రమాలు ఒక ఎత్తు..మొదటి సంవత్సర కార్తీక మాసం 365 లింగ రూప రామలింగేశ్వరునికి మహా లింగార్చన వేద పండితుల మధ్య ప్రత్యేక హెూమాలు.రెండవ సంవత్సర కార్తీక మాసాధ్యంతం నిత్యం మహాన్యాస పూర్వక విశేష అభిషేకం,రుద్ర హెూమం.మూడో సంవత్సర కార్తీక మాసంలో సహస్ర లింగార్చన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం నాలుగో సంవత్సరం కార్తీక మాసం లక్ష బిల్వార్చన ప్రత్యేక అర్చన,హెూమాలు.ఐదవ కార్తీక మాసంలో ఘటఘటాభిషేకం నిత్య పూజా అభిషేకాలు.ఆరవ సంవత్సరం కార్తీక మాసంలో నవ చండి యాగం, వైభవోపేతంగా పార్వతీ రామలింగేశ్వరుల కళ్యాణం.ఏడవ కార్తీక మాసంలో ప్రతి రోజూ ప్రత్యేక పుష్పాలంకరణలో రామలింగేశ్వరుడి దర్శనం,చివరి రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం.ఎనిమిదవ సంవత్సరం కార్తీక మాసంలో ప్రతి రోజు మహాన్యాస పూర్వక అభిషేకాలు రుద్ర హెూమం నిత్య



అలంకరణలు.తొమ్మిదో కార్తీక మాసంలో అఘోరాత్ర అభిషేక కార్యక్రమాలు శివ పార్వతుల కళ్యాణం. పదవ సంవత్సరం కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు పుష్ప లింగార్చన కార్యక్రమాలు జరిగాయి.పదకొండవ సంవత్సరం కార్తీక మాసం శత రుద్ర యాగం,విగ్రహాల సంప్రోక్షణ,వేద స్వస్తి శివ పార్వతుల మాహ ప్రసాద వితరణ కార్యక్రమం.పన్నెండవ కార్తీక మాసాన చండీయాగం,రుద్రయాగం,సూర్య నమస్కారాలు,నవగ్రహ హెూమం,వాస్తు హెూమం,వేద స్వస్తి,శివ పార్వతుల కళ్యాణ మహెూత్సవం,అన్న ప్రసాద వితరణ,శివ పార్వతుల ఊరేగింపు మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు.కార్తీక మాసమంతయు భక్తితో నీకు చేసిన అభిషేకార్చన వేదమంత్రోచ్చరణలతో ఆనందభరితుడవై మాయందు దయతో కోరుకున్న కోర్కెలు నెరవేర్చ కదిలిన భోళా శంకరా..ఈ మాసాధ్యాంతం పూజా కార్యక్రమాలతో అలసి సొలసి ఈ సాయంత్రపు సమయాన ఆ చల్లటి గాలుల మధ్య సేద తీరుతూ మా పుర వీధుల విహారంకై విచేయుచున్న శివయ్య..ధగధగ మెరిసే కాంతుల మధ్య దేదీప్యమానంగా దర్శనమిస్తూ కన్నుల పండుగగా సాగే నీ ఊరేగింపు చూడ మది పరవశంతో తడి కన్నులై నీ చరణాలను శరణు కోరుతుంది శివయ్య ఇలా



ప్రతి సంవత్సరము కార్తీక మాసంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను రామలింగేశ్వర స్వామి భక్తుల,గ్రామస్తుల సహాయ సహకారంతో దేదీప్యమానంగా మహెూన్నతంగా నిర్వహిస్తూ వస్తున్నారు.దేవాలయ అర్చకులు రమణ శర్మ పవన్ శర్మ ఎంతో శ్రమ తీసుకొని భక్తుల సహకారంతో దేవాలయం కి కావలసిన జరగవలసిన అభివృద్ధి చేస్తూ విధిగా పూజ కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చే భక్తులకి ఎలాంటి ఇబ్బందీ లేకుండా సౌకర్యాలు కల్పించారు. ఆహ్లాదంగా,అడుగు పెట్టగానే ప్రశాంత వాతావరణంలో గుడి వాతావరణం మనసులో భక్తి భావాన్ని తట్టి లేపుతుంది.గ్రహ దోషాల దృష్ట్యా వివాహం కాని వారు,సంతానం లేనివారు ఈ ఆలయంలో ప్రత్యేక పూజా అభిషేకాలు,నవగ్రహ పూజ,గోపూజ, నాగ దోష నివారణ పూజలు నిర్వహించడం వల్ల వివాహం జరగడం, సంతాన ప్రాప్తి కలుగుతుందని ఇక్కడి ప్రసిద్ధి.శ్రీనివాస భక్త జన మండలి వారి ఆధ్వర్యంలో ప్రతి వారం భజన కార్యక్రమాలు..నవగ్రహ పూజలు హెూమాలు,నాగ దోష,కుజ దోష నివారణ పూజలు, ఇక్కడి లింగ రూపం కాశీ నుండి తెచ్చి ప్రతిష్టించారు,50 అడుగుల గాలి గోపురం,నందీశ్వరుడి అర్ధ మండపం,రాతి మీద విగ్రహం ఇక్కడ విశేషంగా చూడవలసిన ఆలయ ప్రత్యేకతలు,ప్రతి శివరాత్రికి శివ



పార్వతుల కళ్యాణం,బండ్లు తిరుగుడు పండుగను జాతరలాగ నిర్వహిస్తుంటారు.చెక్కతో చేసిన 20 అడుగుల రథం శివ పార్వతుల ఊరేగింపును ఘనంగా నిర్వహించేవారు.విద్యారణ్య మహా సంస్థానాధీశ్వరులు శ్రీ శ్రీ శ్రీ శంకరాచార్య జగద్గురువులు హంపి విరూపాక్ష పీఠాధిపతి గురువులు కూడా ఇన్ని ప్రత్యేకతలు వున్న దేవాలయాన్ని సందర్శించారు.జగద్గురు గీతా ఆశ్రమ పీఠాధిపతి బ్రహ్మశ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామి వారు కూడా ఈ రామలింగేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు.అలాగే సినీ,రాజకీయ ప్రముఖులు కూడా స్వామి వారి దర్శానికి ఈ దేవాలయానికి వస్తుంటారు.ఈ దేవాలయానికి ఇతర ప్రాంతాల నుండి కూడా రవాణా సౌకర్యం గలదు.వరంగల్, మహబూబాబాద్ నుండి తొర్రూరు మీదుగా బస్ సౌకర్యం,సూర్యాపేట ఖమ్మం నుండి దంతాలపల్లి మీదుగా రవాణా సదుపాయం కలదని ఆలయ అర్చకులు తెలిపారు.**సర్వజన సుఖినోభవంతు అందరికీ శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆశీస్సులు కలగాలని కోరుతూ ఆలయ అర్చకులు పోలంపల్లి రమణశర్మ, పవన్ శర్మ**